# శ్రీలంక ఉత్తర ప్రావిన్సులలో ఎన్నికలు

సెప్టెంబర్ 24, 2013

సెప్టెంబర్ 21, 2013 న శ్రీలంకలోని ఉత్తర ప్రావిన్షియల్ కౌన్సిల్ తో సహ మూడు ప్రావిన్షియల్ కౌన్సిళ్లలో ఎన్నికలు విజయవంతముగా జరుగుటను భారత్ స్వాగతీస్తోంది. అధిక శాతంలో వోటర్లు పాల్గొన్న మరియు అనేక రాజకీయ పార్టీలు వుత్సాహంగా ఎన్నికలలో పాలుపంచుకున్న విధానం శ్రీలంక లో ప్రజాస్వామ్య పరిరక్షణకు మరియు ప్రావిన్షియల్ కౌన్సిల్ తో సహ అన్నీ ప్రజాస్వామ్య ప్రతినిధ్య సంస్థలకు ఎన్నికలు జరగాలన్న శ్రీలంక ప్రజానీకం యొక్క ఎడతెగని సంకల్పాన్ని సూచిస్తోంది ఫోరం ఆఫ్ సౌత్ ఆసియన్ ఎలెక్షన్ మేనేజ్మెంట్ బాడీస్ మరియు కామన్వెల్త్ నుండి వచ్చిన పరిశీలకులు చేసిన పరిశీలనలు మేము చూసాము. ఈ ఎన్నికలు ప్రజాభీష్టాన్ని తెలియచెప్పే విధంగా జరిగాయని అందరూ అభిప్రాయపడ్డారు.

2. ఉత్తర ప్రావిన్షియల్ కౌన్సిల్లో ఎన్నికలు జరుపుతామని తాము అంతర్జాతీయ సమూహమునకు ఇచ్చిన వాగ్దానమును శ్రీలంక ప్రభుత్వము నెరవేర్చింది. 13వ సవరణ పూర్తి అమలు తో సహ శ్రీలంక ప్రభుత్వము అంతర్జాతీయ సమూహమునకు చేసిన మిగతా ముఖ్యమైన వాగ్ధానములు కూడా శ్రీలంక అమలు చేస్తుందని మేము ఎదురు చూస్తున్నాము.

3. శ్రీలంక ప్రభుత్వము మరియు టిఎన్ఏ చేసిన అనుకూల ప్రకటనలను మేము చూసాము. ఉత్తర ప్రావిన్సు ప్రజల శ్రేయస్సు కొరకు కలిసి పనిచేయటానికి ఇద్దరు అనుకూలత చూపడమనేది నిజంగా సంతృప్తి కలిగించే విషయం. ముప్పయి సంవత్సరముల దీర్ఘ సాయుధ పోరాటము నుంచి బయటపడిన ఉత్తర ప్రావిన్సు ప్రజల యొక్క తక్షణ

అవసరాలను వెంటనే ప్రయోజనకరముగా తీర్చుటకు పై రెండు వర్గాలు కూడా పరస్పర భాగస్వామ్యముతో మరియు అనుకూలతతో కలిసి పనిచేయాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము. కేవలం ఈ రకమైన సహకార పంథా మాత్రమే అక్కడ వర్గాల మధ్య సయోధ్య కు దారి చూపుతుంది.

3. శ్రీలంకలోని మైనారిటీస్ తో సహ అన్నీ వర్గాలు సమైక్య శ్రీలంకలో వారు సమాన భాగిదారులుగా భావించడానికి మరియు సమానతతో, న్యాయముతో, హుందాతో మరియు ఆత్మగౌరవముతో నిండిన భవిష్యత్తు కొరకు ఎదురు చూసేందుకు అవసరమైన ఈ పై ప్రక్రియ ను ముందుకు తీసుకువెళ్ళుటకు భారత ప్రభుత్వము శ్రీలంకలోని రెండు వర్గాలతో కలిసి పనిచేయుటకు కట్టుబడివుంది.

న్యూ ఢిల్లీ

సెప్టెంబర్ 24, 2013